DB14-1-1-TE

# మీరు విశ్వాసం లోంచి పడిపోకుండా ఉండేందుకు కార్యక్రమం - 1.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఈరోజు జాన్ ఆంకెర్ బర్గ్ షోలో హైస్కూలు రోజుల్లో సంఘారాధనలకు క్రమంగా హాజరయ్యే యువతలో 70 శాతం కాలేజీకి లేక యూనివర్సిటీకి వెళ్లినప్పుడు క్రైస్తవ విశ్వాసంలోంచి వెనక్కి జారిపోతున్నారని, గణాంకాలు స్పష్టంగా తెలుపుతున్నాయి. విశ్వాసంలో పెరిగిన వీరు దాన్ని ఎందుకు వదిలివేస్తున్నారు? యూనివర్సిటీలో చేరగానే తాము యిప్పుడు సండేస్కూల్లో లేమనే సంగతిని విద్యార్థులు వెంటనే గ్రహిస్తారు. యేసు ఎవరనే విషయాన్ని, క్రైస్తవ్యం ఎలా ప్రారంభమయిందనే అంశాన్ని ప్రొఫెసర్లు ప్రశ్నిస్తుంటారు. యేసు మృతుల్లోంచి లేచాడని ఎలానమ్మడం? బైబిలు ఎలా రూపొందింది? బైబిల్లోని సమాచారాన్ని మనం నమ్మవచ్చునా?

జ్ఞానయుక్తమైన అనుమానాల వలన తమ విశ్వాసాన్ని వదిలి వేశామని 32 శాతం క్రైస్తవ విద్యార్థులన్నారు. విశ్వసించడంపైన వారినిప్పుడు నమ్మకం కలగడం లేదు. జవాబు చెప్పలేని ప్రశ్నలు చాలా ఎక్కువగా ఉన్నాయని వారు తలుస్తున్నారు.

యేసు నిజమైన దేవుని కుమారుడని తాము నమ్మడం లేదని 63 శాతం యువక్రైస్తవులన్నారు.

యేసు పునరుత్థానుడయ్యాడని తాము నమ్మమని 51 శాతం ప్రజలన్నారు.

68 శాతం పరిశుద్ధాత్మ ఉన్నాడని నమ్మమని చెప్పారు.

కేవలం 33 శాతం, తాము పెద్దైన తర్వాత తమ జీవితాల్లో చర్చికి ముఖ్యత్వం ఉంటుందన్నారు.

ఐతే ఈ ఆలోచనల్ని మార్చగలము. క్రైస్తవేత్తర యూనివర్సిటీలో చేరినప్పుడు నా మనసులోని విశ్వాసాలన్ని సవాలు చేయబడిన సంఘటన నాకు గుర్తున్నది. కనుక, విశ్వాసంలోంచి పడిపోకుండా ఉండేందుకు మీ బిడ్డలు యూనివర్సిటీలో చెరక ముందు నేర్చుకో వలసిన సంగతులని, ఈ కార్యక్రమంకు పేరు పెట్టాను. ఈ కార్యక్రమం కేవలం విద్యార్థులకే కాదు, క్రైస్తవేత్తరులతో కలిసి ఉన్న ప్రతీ క్రైస్తవునికీ అవసరం.

ఈనాటి అంశాన్ని చర్చించే అతిథి డా. డార్రెల్ బోక్ ఈయన నేడు దేశంలో యేసు చరిత్రను బోదించే పండితులలో ముఖ్యుడు, ప్రపంచ వ్యాప్తంగా లోకా సువార్తను అపోస్తలుల కార్యాలను బోధించే పండితుల్లో

ఒకరు. డల్లాస్ థియోలాజికలు సెమినరీలో కొత్తనిబంధన అధ్యయనాలను బోధించే సీనియరు ప్రొఫెసరు. 30 పుస్తకాలను రచించారు. ABC, CNN, FOX, Discovery చానళ్లలో ప్రసంగించారు. ఈ జాన్ ఆంకేర్ బర్గ్ ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొమ్మని ఆహ్వానిస్తున్నాము.

****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి స్వాగతం. ఈ రోజు కార్యక్రమంలో మీ కోక ముఖ్యమైన ప్రశ్న ఉన్నది. కాలేజీకి, యూనివర్సిటీకి వెళ్తున్న మీ కుమారులు కుమార్తెలు, మనుమలకు సంబంధించిన ప్రశ్న ఇది. ఇది వారి మొదటి లేక రెండవ ఏడాది కావచ్చు. వారు తమ విశ్వాసాన్ని కాపాడుకోగాలరా అనేదే నా ప్రశ్న. విద్యార్థులు యూనివర్సిటీలలో చేరేందుకు ముందు ఇతర ప్రశ్నలతో పాటు వారు ముఖ్యంగా ఈ క్రింది ప్రశ్నలకు జవాబుల నివాలని నేను నమ్ముతున్నాను.

క్రైస్తవ విశ్వాస మేలా మొదలైయింది? యేసు చెప్పిన మాటలకు, చేసిన పనులకు కొత్తనిబంధనలోని పుస్తకాలు మంచి చరిత్ర ఆధారాలనిస్తున్నాయా? యేసు మామూలు మత బోధకుడు కాదని, శరీరధారియైన దేవుడని మనకు ఏ ఆధారాలు తెలియజేస్తున్నాయి? బైబిలు పుస్తకాలను ఎవరు వ్రాశారు? అవి ఎవరి కోసం వ్రాయబడ్డాయి? యేసు ఈస్టరు ఆదివారం ఉదయాన సమాధిని విడిచి మృతులల్లోంచి లేచాడని మనము ఎలా గుర్తిస్తున్నాము?

ప్రస్తుతం విద్యార్థులు యూనివర్సిటీలో చేరిన కొద్దిరోజులలోనే, తాము ఇప్పుడు సండేస్కూలు క్లాసుల్లో లేమనే సంగతిని గ్రహిస్తున్నారు. తమ విశ్వాసాన్ని కాపాడుకోడానికి వారు ఇక్కడ ముఖ్యమైన కొన్ని సంగతులను తెలుసు కోవాలి. విమర్శక పండితులు, విద్యార్థుల నమ్మకాలను ప్రశ్నించినప్పుడు, వారు తమ విశ్వాసాన్ని కాపాడుకుంటూ ఎలాంటి సాక్ష్యాల్ని చూపించాలనే అంశాన్ని గురించి వివరించేందుకు, ప్రపంచ వ్యాప్తంగా ఉత్తమ శ్రేణి పండితులలో ఒకబు నేడు ఇక్కడకు వచ్చారు.

మన అతిథి డా. డారైల్ బోక్. యేసు చరిత్ర గురించిన సుప్రసిద్ధ పండితులలో ఒకరు. లోకా సువార్త అపోస్తలులకార్యముల గ్రంధాల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసారు. డల్లాస్ థియోలాజికలు సెమినరీలో కొత్తనిబంధన అధ్యయనాలను బోధించే సీనియరు ప్రొఫెసరు. టెలివిజను కార్యక్రమాల్లో ఎప్పుడైనా యేసు చరిత్రకు సంబంధించిన చర్చలు జరుగుతున్నట్లైతే, అలాంటి కార్యక్రమాలకు డా. డారైల్ బోక్ ను తప్పక ఆహ్వానిస్తుంటారు. పలుమార్లు ABC, CNN, FOX, Discovery చానల్ కార్యక్రమాలలో పాల్గొన్నారు. డారైల్. తరగతులకు వెళ్తున్న మొదటి రోజులలో ఈ విద్యార్థుల మనసులలో ఏంజరుగుతుందో చెప్పండి. విమర్శలకు జవాబుగా వారెలాంటి సాక్ష్యాన్ని ఉపయోగించాలి? ఎలా వాదించాలి?

**డా. డారెల్ బోక్:** చూడండి. తరగతులకు రాగానే, లేక యూనివర్సిటీ ప్రాంగణంలోకి ప్రవేశించగానే, కొన్ని ప్రశ్నలను ఎదుర్కోవాలి, దేవుడు నిజంగా ఉన్నాడా? బైబిలు నిజమైనదేనా? కొత్త నిబంధనను నమ్మ వచ్చునా? యేసు జీవించాడా? యేసును గురించి మనకెంతతెలుసు? కనుక, చర్చికి వెళ్ళడంకంటే ఇక్కడ పరిస్థితివేరు. చూడండి, మనం, మనం చర్చికి వెళ్లి బైబిలును తెరిచి దాన్లోని సంగతుల్ని చదువుతాం. మీ విశ్వాసాన్ని బలపరచే సంగతులు అన్నీ ఆ వచనాలలోనే ఉన్నాయి. ఆ పేజీని తెరిచి వచనాన్ని చదివి నేరుగా చర్చ ప్రారంబించగలం. యూనివర్సిటీలలో ఏంజరుగుతున్నదంటే, వీటిని, ఈ పేజీలను పుస్తకంలోంచి చింపివేయడం లేదు కానీ, వాటిని లోపల పెట్టాలనే ప్రయత్నం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సవాలు చేయబడుతున్నాయి.

**డా. డారెల్ బోక్:** సవాలు చేయబడుతున్నాయి. కనుక ప్రశ్న ఏంటంటే నిజంగా యేసు ఈ మాటల్ని చెప్పాడా? ఫలానా రచయితయే ఫలాని పుస్తకాన్ని వ్రాసాడని మీరు కచ్చితంగా ఎలా చెప్పగలరు? ఈ గ్రంధంలోని సంగతులు నిజంగా మొదట శతాబ్దంలో జరిగాయని మీరెలా చెప్పగలరు? బైబిల్లో అలా వ్రాసి యున్నందున చెబుతున్నానని మీరు అనేందుకు వీల్లేదు. ఎందుకంటే బైబిలు జవాబుగా ఉన్న స్థితినుండి ఇప్పుడు ప్రశ్నగా మారింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నిజమే దీన్నే మరో విదంగా చెబితే, నేను విశ్వవిద్యాలయాల ప్రాంగణాలలోను, సంఘాలలోను ప్రసంగిస్తూ ప్రజలకు చెబుతుంటాను. చూడండి, మీరు అబ్రహాము లింకను జీవిత చరిత్రను పరిశీలించినట్లే దీనినీ పరిశీలించండి. ఇవి చక్కని ఆధారాలు. ఇవి చరిత్రలోంచి తీసుకున్న సత్యాలు. ఈ చరిత్రాధారాలు లింకను గురించి యేమని చెబుతున్నాయో మీరు పరిశీలించగలరు. అతడు ధియేటరులో చంపబడ్డాడా? లేక అరిటి తొక్కపై జారిపడి మరణించాడా? నిజంగా ఏంజరిగింది? సమాచారాన్ని బట్టి చెప్పగలం. బైబిలు దైవావేశంవలన కలగలేదనీ, దాన్లో తప్పులున్నాయనీ మేమనడంలేదు. ఈ విషయంలో మేము వాదించడం లేదు. కొన్ని నిర్ణయాల తర్వాత దాన్ని గురించి చర్చిద్దాం. ఐతే ఈ పుస్తకం ఆకాశంలోంచి పడిందనీ దాన్ని వీదుల్లోంచి తీసుకుని, ఇదే దేవుడిచ్చిన అధికార మత గ్రంథమని, విద్యార్థులు వాదించడానికి వీల్లేదుని చెబుతున్నాము. చారిత్రాత్మక వ్రాతప్రతులున్నాయంటున్నారు. బలమైన సాక్ష్యాదారాలున్నాయి. నిజానికి ఆది క్రైస్తవుల్ని గురించీ క్రీస్తును గురించీ సాక్ష్యాదారాలున్నాయి.

**డా. డారెల్ బోక్:** ఔను, ఇక్కడేమౌతుందంటే విద్యార్థి బజారులోకి వెళితే బైబిలును గురించి అనేక వ్యాఖ్యానాలను వింటున్నాడు. బైబిలును గురించిన అనేక ప్రశ్నలను దాన్ని నమ్మవచ్చునా?

విశ్వసించవచ్చునా అనే ప్రశ్నలను అతడు వింటున్నాడు. యూనివర్సిటీకి ముందు, సండేస్కూలులో బైబిలు సత్యమైనది అనే ప్రసంగాల్నీ మాత్రమె విని ఉంటే, బైబిలు సత్యాలను అతడు ఇతరులకు వివరించాలి గనుక, సండేస్కూలులో నేర్చుకున్న అంశాలు మాత్రమే ఇతడికి సరిపోవు. ఈ ప్రశ్నలకు జవాబులు చెప్పాగలిగిన మంచి విద్యార్థులు మనకు కావాలి. ఈ చర్చలను గురించిన పూర్తి అవగాహన ఉన్న విద్యార్థులు కావాలి. ఇలా చెప్పగలిగిన విద్యార్థులు కావాలి. "ఈ సంభాషణలలోని అంతరార్థం మాకు తెలుసు. మీరు చెప్పబోతున్న సంగాతులలో కొన్నింటిని మేము ముందుగానే విని ఉన్నాము. ఈ సంగతులను గురించి కొంచం చర్చించాలి. ఇలాంటి చర్చలను సాగిస్తున్నప్పుడు బైబిలు గ్రంధం చెబుతున్న సంగతులను మేము జాగ్రత్తగా పరిశీలించి చేసినప్పుడు, ఆ సంగతులన్నీ పూర్తిగా వాస్తవాలేనని చెప్పడానికి కావాల్సినన్ని సాక్ష్యాధారాలున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మీరందరూ కాలేజీలలో వినే మాటను చెబుతున్నాను. వినండి. అమ్మలు, నాన్నలు, వినండి. మీ బిడ్డను క్రైస్తవేత్తర కాలేజీకో, యూనివర్సిటీకో పంపితే, వారు ఈ మాటల్నీ వినాల్సిందే తప్పక. యేసు క్రీస్తు తన శిష్యులకు చెప్పిన అంశాలపైన సువార్త ఆధారపడదు, ఐతే అది క్రైస్తవ శకపు మొదటి శతాబ్దాలలో కాల క్రమంలో అంచెల వారీగా అత్యధికసంఖ్యాకుల స్వరంగా ఎదిగిపోయింది. దీని అర్థంఏమిటి? విమర్శకులు యేమని చెబుతున్నారు? మీరు క్రైస్తవ విద్యార్థి ఐతే దీనిని ఎలా వివరిస్తారు?

**డా. డారెల్ బోక్:** చూడండి, కొత్త నిబంధన గ్రంథంలో మనం చూస్తున్న వేదాంతపరమైన సంగతులు యేసు పరిచర్యలోంచి నేరుగా వచ్చిన అంశాలుకావని, అపోస్తలుల రచనలు కావనీ విమర్శకులంటున్నారు. ఎందుకంటే ఈ రెండు మూలాధారాలనుండి లేఖనాన్ని వారు దూరం చూస్తున్నారు. వారేమని వాదిస్తున్నారంటే, ఇది తరువాత ప్రతిఫలించిందని, మొదటి శతాబ్దం చివర్లో వచ్చిన వేదాంతాన్ని ఇది ప్రతిఫలించిందనీ చెబుతున్నారు. కనుక వీరి సంభాషణలలో కొన్ని భాగాలు ఈ రచనలు వ్రాయబడిన కాలానికి, ఆ సంఘటనలు జరిగిన కాలానికి దశాబ్దాల వ్యత్యాసమున్నప్పటికి, సంఘటనల్నీ మాత్రం కచ్చితంగా తెలుపుతున్నాయి. మనమిప్పుడు ఆ సంఘటనలు జరిగిన కాలానికి, అనగా ముప్పైల ప్రారంభకాలానికి, ఆ తర్వాత ముఖ్యంగా కొత్త నిబంధన సువార్తలు వ్రాయబడిన కాలానికి, అనగా యాభైలనుండి తొంభైల మధ్యనున్న అంతరాన్ని గురించి చర్చించాబోతున్నాం. కొందరు ఇది ఎనభైలలో తొంభైలలో జరిగా యంటున్నారు. ఈకాల వ్యత్యాసం ముఖ్యం కాదు గానీ ఇవి జరిగాయని నమ్మడమే ముఖ్యం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను. యేసు క్రీ. శ. 30-33 వరకు జీవించిన సంగతిని చెబుతున్నారు. చనిపోయి, తిరిగి లేచాడు. తరువాత అపోస్తలులు వచ్చారు ఇదే ఆ వివరము.

**డా. డారెల్ బోక్:** నిజమే

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** తర్వాత వారు తమ ఆలోచనల్ని పుస్తకాలుగా వ్రాయడం ప్రారంభించిన కాలంనుండి, పత్రికల్ని వ్రాస్తున్నప్పటినుండి, అనగా క్రీ. శ. 40, 50, 60 లలో ఇది ప్రారంభం. కనుక మేము చెబుతున్న విరామం, ఆదికాలంలో క్రైస్తవులకు ఏ ఆధారాలున్నాయి. యేసు జీవించిన కాలానికి, ఆయన్ను గురించి వ్రాసిన కాలానికి మధ్యనున్న విరామంలో క్రైస్తవులు అనేక విషయాల్ని జోడించి వ్రాయలేదని ఎలా చెప్పగలం?

**డా. డారెల్ బోక్:** తరగతిలో విద్యార్ధులకు ఈ అంశాలే బోధించబడతాయి. యేసు జీవితంలో ఈ సంఘటనలు జరిగిన కాలానికి, ఆ యా సంఘటనలు వ్రాయబడిన కాలానికీ, మధ్య కొంత కాలం గడిచిపోయిందనీ క్లాసులో విద్యార్ధులకు చెబుతారు. ఐతే కొన్ని సంఘటనలు అతిశయోక్తికాదు. యేసు చేసిన పనులు ఇక్కడ అందరికీ తెలుస్తున్నాయి. యేసు క్రీస్తు చేసిన పనులను గురించీ, వాటి ఫలితాలను గురించి, ప్రజలు గ్రహించి వాటిల్లోని అంతరార్ధం గ్రహిస్తున్నారు. ఇక్కడ కొంత అభివృద్ధి కనపడుతున్నది, ఐతే ఆ అభివృద్ధిని మించి కొన్ని సంగతుల్ని వినాల్సివస్తున్నది. కొన్ని సంఘటనల్ని కల్పించి వ్రాశారు. కొన్ని వివరాలను వదిలి పేశారు, లేదా సంగతుల్ని తప్పుగా రాశారు. ఈ విరామ కాలంలో ఇలాంటి రకరకాల మాటలు వినవస్తున్నాయి. ఈ విరామం సమస్యలమయం. ఈ విరామం నోటిమాటల కాలం. నోటి మాటల కాలంలో వ్రాతప్రతులు లేవు. ప్రజలు చేపుకున్న మాటలే మన ఆధారాలు. ఆ మాటల ఆధారాలు కాల గర్భంలో కలిసి పోయాయి కనుక ఇప్పుడు మనం శూన్యంతో వ్యవహరిస్తున్నాము. ఇప్పుడు ఆ శూన్యాన్ని ఉపాధ్యాయాలు, ఒకరకమైన ఆలోచనతో నింపుతున్నారు, ఐతే మేమిక్కడ యేమని చెబుతున్నామంటే, మరొకరకమైన సంగతులు జరిగాయని మీరు గుర్తించాలని కోరుతున్నాం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను. వారు ఇలా చెబుతున్నారు. విరామం ఉన్నది నిజమే ఈ పత్రికలున్నాయి. కొత్త నిబంధన పుస్తకాలున్నాయి. 27 పుస్తకాలు పత్రికలు ఉన్నాయి, మంచిది, ఐతే వారు ఇదంతా ఎలా జరిగిందంటున్నారు? కొందరు, దీన్ని ఊహించి రాశారంటున్నారు. దీనికి నిజంతో సంబంధంలేదు. లేదా, కాలక్రమంలో ప్రజల ఆలోచనలు మెల్లగా మారడం కనిపిస్తున్నదన్నారు. మీరేమంటారు?

**డా. డారెల్ బోక్:** మొదటగా, వారు దీన్ని ఎలా వివరిస్తారో గుర్తించాం. వారు దీనిని ఎలా వివరిస్తారంటే, దీని కథనాల్లోని వ్యత్యాసాల్ని ఎత్తి చూపిస్తారు. పత్రాలలోని వ్యతిరేకతలను వాడుకుంటారు. తర్వాత తమ జవాబుతో విరామాన్నిపూడుస్తారు. మొదటి ఆధారం ఈ మాటను చెప్పడం లేదు. దీన్ని గురించిన సాక్ష్యాధారం ఏమీ దొరకలేదు. కనుక ఈ కొత్త అంశాన్ని ఇక్కడ రచయితయే పుస్తకంలో వ్రాసి యుండాలి. ఇది మరెక్కనుంచే వచ్చిచేరింది. ఇది యేసు చరిత్రకాదు. వారు ఈ విధమైన వివరణలనిస్తున్నారు. నోటి మాటల పారంపర్యం ఇక్కడ ఉన్నదని మేము చెబుతున్నాము. ఈనోటి మాటల పారంపర్యాచారమనేది, సంఘానికి తెలిసినదానికంటే వ్రాతప్రతుల్లో వ్రాయబడినదానికంటే అధికమైనది. కనుక, ఏమి వ్రాయాలనే విషయంలో రచయితలు ఎంపిక చేసుకుంటున్నారు. ఒక రచయిత ఒక గుంపు వివరాలను, మరో రచయిత పారంపర్యంలో తనకు తెలిసిన మరోరకం వివరాలను వ్రాసి యుండొచ్చు. కొత్తగా కనుగొన్నవి కావు. వ్యత్యాసం, కనుగొనడానికి సమానం కాదు. వ్యత్యాసం వ్యతిరేకతకు సమానం కాదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నిజమే. యేసు చేసిన అద్భుతాలను చూసిన ప్రజలను గురించి ఆలోచించండి. ఆయన అనేక ప్రాంతాలలో అద్భుతాలను చేస్తున్నాడు. పలు ప్రాంతాలలో భోదిస్తున్నాడు కనుక ఆయా గ్రామాల్లో ప్రజలు వింటున్నారు. యేసు జీవితాన్ని చూస్తున్నారు. నిజమే చూసిన సంగతుల్ని వారు వ్రాసిఉంచుకున్నారేమో. అదే గ్రామంలోని మరొక వ్యక్తి తన శైలిలో వ్రాశాడు. ప్రమాదాన్ని చూశారు. నలుగురు చిన్న వ్యత్యాసాలతో రాశాడు, ఒకే ప్రమాదం. ఔనా? ఇవే సంగతులు కొత్త నిబంధనలో వ్రాయబడ్డాయి. మత్తయి దీన్ని ఎలా చూశాడు మార్కు ఎలా చూశాడు? లూకా ఎలా రాశాడు? అపోస్తాలుడు యోహాను ఎలా గుర్తించుకున్నాడు? వారు ఎలా వర్ణించారు? ఐతే మొదటి సంఘటనను వారొక ఫోటో కాపీలాగా వ్రాసి, " నేను అక్కడున్నాను. అది జరిగింది. నా పేరు రాయండి" అనలేదు. ముఖ్యమైన వాణి తాలించిన ఇతర అంశాల్ని కూడా జోడించారు. ఎందుకంటే వారు అక్కడ వివిధ రకాల ప్రజలతో మాట్లాడారేమో.

**డా. డారెల్ బోక్:** ఔను, నిజానికి, యోహాను సువార్తను చూస్తే దానిలోని 88 శాతం సంగతులు మత్తయి, మార్కు, లూకా సువార్తలలో కనబడవు. యోహాను ఇప్పుడు రంగంలోకి వచ్చి , " యేసు పరిచర్యను ఇప్పుడు మీకు కొత్త కోణంలో చూపించబోతున్నాను. సైనాప్టిక్ పారంపర్యంలో లేని కొత్త అంశాలను నేను వ్రాయబోతున్నా నన్నాడు. మత్తయి, మార్కు, లూకా సువార్తల్లో లేనివి. ఈ పుస్తకాల మధ్యనున్న భేదాలను గురించి నాస్తికులు ప్రశ్నిస్తున్నారు. ఐతే దానిని మించి ఇక్కడ మరొక అదనపు సమస్య ఉన్నది. ఈ కదనంలోంచి రకరకాల ప్రశ్నలు పుట్టుకు వచ్చాయి. యేసును గురించిన ప్రశ్నలు మాత్రమే కాదు. బైబిలును గురించిన ప్రశ్నలు కాదు. దేవుని గురించిన ప్రశ్నలు కూడా ఉన్నాయి. కనుక దేవుడు సూచక క్రియల్ని

చేశాడనే అంశం కూడా చర్చకు వచ్చింది. కనుక, అక్షరాలా, మీరు ఈ బైబిలును తెరిచి చదివినప్పుడు, " ఆదియందు దేవుడు సృజించెను" అనే మాట, తర్వాత దేవుడు "పలికాడు", ఈ రెండు పదాలు మొదట్లో ఉన్నాయి. ఆ వచనంలోని మొదటి పదాన్ని మనం గుర్తించలేము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది ప్రియులారా! మీకు గుర్తు చేస్తున్నాను. బిల్ ఓ రైల్లీ తను వ్రాసిన Killing Jesus అనే పుస్తకాన్ని గురించి మాట్లాడుతూ, దాన్ని Bibliography లో కూడా వ్రాశాడు - బైబిలు ఆధారాల్ని ఎలా కనుగొనాలో డార్రెల్ కు తెలుసునన్నాడు. ఎక్కువ బలమైన, నమ్మదగిన ఆధారాలను కొన్నిటిని చెప్పండి. వీటిని మీరిలా నిర్ణయిస్తారు? నిజమైన సాక్ష్యాధారాలున్నాయి మీకందరికీ తెలిసిన ఒక మీకందరికీ తెలిసిన తేలికైన ఉదాహరణను ఈయన వివరించాలి మొదటి కొరింధీ 15 - వ్రాతప్రతులతో పాటు నోటిమాటల సమాచారం కూడా ఆ నాటి సంఘటనలనెలా తెలియజేస్తాయో ఈయన వివరిస్తాడు. ఇది అద్భుతమైన అంశం. చూస్తూనే ఉండండి మేము వెంటనే వచ్చేస్తాం.

---

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది మళ్ళీ వచ్చాం. మనం డా. డార్రెల్ బొక్ తో చర్చిస్తున్నాం. నేటి మన చర్చాంశం, విద్యార్థులు యూనివర్సిటీకి వెళ్ళే ముందు ఏ సంగతుల్ని తెలుసుకోవాలి? చూడండి, యూనివర్సిటీలు యేసును, బైబిలును, దేవుడిని గురించిన విశ్వాసాన్ని విద్యార్థుల్లో పెంచడంలేదు కనుక విద్యార్థులు తమను తాము ఏవిధంగా కాపాడుకోవాలి? సాక్ష్యాధారాలేమిటి?

ఆది కాలపు సమాచారం మనకు ఏ విధంగా లభించింది? యేసును గురించిన కచ్చితమైన సమాచారం మనకు నిజంగా లభించిందా? ఔనా? బైబిల్లోని ఈ వచనం చేబుతున్నదనకూడదు. ఐతే మీరు బైబిలును తెరిచి, కొంత సమాచారాన్ని నేను సేకరించాను. పురాతన చరిత్రను పరిశీలించే వారికిది సాక్ష్యాధారాలనిస్తుంది. యేసు కాలపు సంగతుల్ని గ్రహించామని "మీరు చెప్పగలరు. మొదటి కొరింధీ 15లోని ఈ అంశాన్ని డార్రెల్ మీకు చెప్పగా వివరించగలడు.

పౌలు దీనిని క్రీ. శ. 55 లో వ్రాశాడు. ఈ సమాచారాన్ని మొదట క్రీ. శ. 50 లో బోధించాడుకనుక యేసు 30 చనిపోతే ఇరవై, ఇరవైఐదేళ్ళ తర్వాత కొరింధీ పుస్తకశాలలోకి వచ్చిన పుస్తకం గురించి మాట్లాడుకుంటున్నాం. మొదటి కొరింధీ 15లో ఏమన్నాడు? నాకియ్య బడిన ఉపదేశమును మొదట మీకు (కొరింధీయులకు) అప్పగించితిని. అదెప్పుడియ్యబడింది దార్రెల్ వివరిస్తాడు. లేఖనముల ప్రకారం మూడవ దినమున లేపబడెను. ఆయన కేఫాకును, పండ్రెండుగురికిని కనపడెను. పిమ్మట, ఐదువందలకు మించిన

సహోదరులకు కనపడెను. అనేకులు ఇప్పటి వరకు నిలిచి యున్నారు. కొందరు నిద్రించిరి. తర్వాత ఆయన యాకోబునకు, అపోస్తులులందరికిని అందరికి కడపట పుట్టినట్టున్న నాకునూ కనపడెను". దీని అంతరార్ధమేమిటి. యూదా పండితులు జొఆకిమ్ జెరేమియాస్ మొదటి కొరింధీ 15లోని ఈ వచనాలను చూసి సంగతుల్ని విహంగవీక్షణంలోలా గ్రహించగలిగాడు. వివరాలు చెప్పండి.

**డా. డారెల్ బోక్:** సంఘం యొక్క మూల సిద్ధాంతాలను ఇది తెలుపుతుంది. మొదటి శతాబ్దంలో నోటి మాటల ద్వారా సంగతులు అందించబడుతుండేవి. సాధారణంగా వారు పుస్తకాల్ని రాసేవారు కాదు. పుస్తకాల రచన చాలా అరుదు. కనుక ఒక సంగతిని ఇతరులకు తెలపాలంటే నోటిమాటలద్వారానే తెలియజేస్తుండేవారు. ఏదైనా సంగతిని గుర్తించుకోవాలంటే ఇలా నోటిమాటల పద్ధతిలో యూదులు ప్రవీణులు. కనుక మొదటి కొరింధీలో, " లేఖనముల ప్రాకారం మృతిపొందెను, లేఖనముల ప్రకారం మూడవ దినమున లేపబడెను" అంటున్న ఈ మాటలు ప్రజల గుర్తింపు కొరకే వ్రాయబడినాయి.

ఎందుకంటే ఇదే మూలాధారమైన వేదాంతం. ఈ పారంపర్యాంశాన్ని అందుకున్నానని పౌలు అనుకున్నాడు. అపోస్తులులందరూ బోధిస్తున్న అంశాలను అతడు బోధిస్తున్నాడు. ఇదే అంశాన్ని అతడిక్కడ తెలిపాడు. ఈ అధ్యాయంలోని యేసు పునరుత్థానమనే ముఖ్యమైన అంశాన్ని అతడు సమర్థిస్తున్నాడు.

ఈ క్రైస్తవ సిద్ధాంతంలోంచి మనం గ్రహిస్తున్న మరొక ముఖ్యమైన ఆలోచన ఏమిటనగా క్రీస్తు పునరుత్థానుడై తిరిగి లేచి ప్రజలకు కనిపించడం చరిత్రలో జరిగినదనే అంశం యేసు మరణం, సమాధి చేయబడటం, యేసు పునరుత్థానం అన్నీ ఒకేవరుసలో వ్రాయబడి యున్నాయి. ఇది చరిత్ర.

ఐతే, తరగతి గదుల్లో విద్యార్థులకు చెప్పబడే అంశం, వేదాంత అంశాలు కొన్ని ఉన్నాయి, చరిత్ర అంశాలు కొన్ని ఉన్నాయి- రెండిటినీ కలిపకూడదు, యేసు క్రీస్తు మృతులలోంచి లేచాడనే అంశం, వేదాంత పరమైన అంశం, ఇది చరిత్రకు సంబంధించదు. ఐతే ఈ లేఖన భాగంలో, యేసు క్రీస్తు మరణించి సమాధి చేయబడడాన్ని ఆయన మృతులలోంచి లేచాడనే మాటను, ఒకే వాక్యంలో మొత్తం కలిపి వ్రాశాడు. ఈ పనులన్నీ మొత్తంగా ఒకే వరుసలో కలిసి పోయాయి. మరణించిలేచిన యేసు ప్రజలకు కనిపించిన అంశం, చరిత్రసత్యంలా, ఇక్కడ వ్రాయబడింది. సంఘటనకు మనం 20 ఏళ్ళదూరంలో ఉన్నాం. ఐతే అంతకంటె ముఖ్యమైన అంశం, ఇక్కడ పౌలు చెబుతున్న సంఘటన, అతడిక్కడ బోధిస్తున్నవేదాంతం, వెనక్కు అతడి మార్పు వరకు వెళ్తుంది. అతడి మారుమనస్సు మనం చెబుతున్న సంఘటనలన్నిటినీ మించి వెళ్తుంది. యేసు సిలువ శిక్షకు రెండేళ్ళ తర్వాత అతడు మారిపోయాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నిజమే. యేసు ముప్పైలో మరణిస్తే, పౌలు ముప్పైరెండు ప్రాంతంలో మారి ఉండాలి. ముప్పై ఐదులో అపోస్తులులను కలుసుకున్నాడు. ఐతే, ముప్పై రెండులో ఏదో తనకు ఇయ్యబడిందన్నాడు. ఎవరు దానిచ్చారు?

**డా. డారెల్ బోక్:** చూడండి, దేవుని ప్రత్యక్షతవలన తనకు ఈ అనుభవం కలిగిందని అతడు గలతీ పత్రికలో చప్పాడు. ఐతే, తాను వినిన దానిని బోధించాడని ఇక్కడ గ్రహిస్తున్నాం. అతడప్పుడు క్రీస్తువలన హింసిస్తున్నాడు. అతడు, "నేను ఈ మాటల్ని నమ్మను. వారు చెప్పేది తప్పు" అంటున్నాడు. ప్రజల్ని బందిస్తున్నాడు. స్తేఫనును రాళ్ళతో కొట్టి చంపినా ప్రజలకు మద్దతిస్తున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఐతే, రెండేళ్ళ తర్వాత పౌలు మారడానికి ముందే, కొందరు క్రీస్తును గురించి బోధిస్తున్నారనేందుకు ఇది సాక్ష్యాదారం.

**డా. డారెల్ బోక్:** ఔను, నిజానికి, ఈ అంశానికి మనం చాలా ముఖ్యత్వాన్నివ్వాలి. పౌలుకు యేసు క్రీస్తు కనపడనప్పుడు, " నేను నీవు హింసిస్తున్న క్రీస్తునన్నాడు". ఆ ప్రత్యక్ష్యతను అర్థం చేసుకోడానికి అతడికి ఒక ఆధారం కావాలి. దాన్ని అర్థంచేసుకోడానికి సహాయపడే ఆధారం ఏమిటనగా, అపోస్తులుల బోధలు, సమాధిలో ఎవ్వరూ లేరనడం, యేసు మృతుల్లోంచి లేవడం, సజీవుడు, ఆయనే మెస్సయ్య, ప్రభువు - యేసు క్రీస్తు కనిపించేంతవరకూ పౌలు ఈ మాటలను నమ్మలేదు. అతడికి యేసు కనపడగానే, " అయ్యో! తప్పుచేశానన్నాడు". అతడి అభిప్రాయం మారిపోయింది. ఈ పరిస్థితిలోనుండి. మొదటి శతాబ్దంలో ఆది క్రైస్తవ ఉద్యమంలోనుండి గొప్ప పరిపతి కలిగిన, ఈ వ్యక్తి క్రైస్తవ బోధకునిగా అపోస్తులులుగా రావడం చూస్తున్నాము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను, పౌలు తన పత్రికను ఎవరి కొరకు వ్రాస్తున్నాడో, వారు ఒక వేల తనను నమ్మక పోయినట్లైతే, వెళ్లి యేసును చూసిన ఇదు వందలమందిని అడగమని ఇతడంటున్నాడు. అనగా, యేసు పునరుత్థానాన్ని చూసినా, యూనివర్సిటీలో మీరు వింటున్న కొన్ని వాదాలను ఇవి సులభంగా తొక్కివేయగలవు. శిష్యులు భ్రమలో పడినారనడం, లేక అది దిగులు, మరెన్నో కారణాలు దాన్ని గురించి వివరించండి.

**డా. డారెల్ బోక్:** సరే, ఇక్కడేమౌతున్నదంటే, యేసు మృతులలోంచి లేచిన కథల్ని తీసుకుని, ఈ కథల మధ్య నున్న బేధాలను జాగ్రత్తగా పరిశీలించి విశ్లేషిస్తూ, పునరుత్థానం జరిగిందనే వాదాన్ని కొట్టి వేసేటందుకు ప్రయత్నిస్తుంటారు. ఈ కథలు యేసు సిలువ శిక్ష తవాత కల్పించబడిన కథలనీ, పునరుత్థానం జరగలేదని చెబుతారు. ఐతే దీనిలో చెప్పబడిన కొన్ని అంశాలు ఇవికల్పిత కథలు కావని మనకు తెలియజేస్తున్నాయి. ఐతే, ఇక్కడ ప్రారంభంలోనే జరిగిన ముఖ్యాంశం - దీన్ని తర్వాత వివరంగా చర్చిద్దాం - ఈ సంఘటనలో స్త్రీలు ప్రధమ సాక్షులుగా చూపబడుతున్నారు . పాలస్తీనా సమాజంలో స్త్రీలను సాక్షులుగా పరిగణించరు. మీరు ఈ కథను కల్పించి ఆ సంస్కృతిలో ఇమడ్చాలని ప్రయత్నిస్తునట్లైతే, ఈ పనిని సమర్ధించేందుకు మీరు స్త్రీలను ఎన్నటికీ వాడుకోరు. ఆనాటి సంస్కృతిలో దీనిని ఇమడ్చాలి తిరిగి లేవడం, ఇలాంటి దృశ్యాన్ని చూశామనేందుకు మీరు స్త్రీలను సాక్షులుగా యెన్నటికిని ఎన్నుకోరు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నిజమే. క్లాసులో సంగతిమీకు గుర్తుందా? మేమిద్దరం యూనివర్సిటీలో చేరినప్పుడు, ప్రొఫెసర్లు క్రైస్తవేత్తరులు. మీరప్పటికి క్రైస్తవులు కారు. నేను క్రైస్తవుణ్ణి చేరిన ప్రారంభంలో మా ప్రొఫెసర్లు అందరూ క్రైస్తవేత్తరులే. ఔను, గ్రాడ్ స్కూలులో మా ప్రొఫెసరు క్రైస్తవుడు. నాకు ఆ కాలపు నేపధ్యం తెలియని స్థితిలో ప్రొఫెసర్లు అనేక సంగతులు చెప్పారు. నాకు వివరాలు తెలియవు. యూనివర్సిటీలో చేరిన ఒక సంవత్సరం తర్వాత, విద్యార్ధులు తరగతిలో ప్రొఫెసర్లు చెప్పిన అనేక సంగతుల్ని వింటుంటారు. దీన్లో బలమైన సాక్ష్యాధారాలున్నాయని మీరు ఎలా ప్రోత్సహిస్తారు? వారు సాక్ష్యాలనింకా వినలేదు కదా?

**డా. డారెల్ బోక్:** ఇక్కడ, రెండు సంగతుల్ని వారికి చెప్పాలి. మొదటిది, బలమైన సాక్ష్యాదారమున్నాడని చెప్పాలి. వారు, తరగతి గదిలో వినని ఒక ముఖ్యమైన సంగతి దీనిలో ఉన్నాడని చెప్పాలి. యూనివర్సిటీకి ముందు వారు చర్చిలో కూడా దీన్ని విని ఉండక పోవచ్చు. అందుకే మేము ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము. రెండవదిగా, తరగతి గదిలో మీతో మాట్లాడుతూ బోధిస్తున్న వ్యక్తులు, తమ జీవిత కాలమంతా ఈ అంశాన్ని గురించి అధ్యయనం చేశారనే సంగతిని మీరు గ్రహించాలి. ఒకటి రెండు వారాల్లో ఈ సంగతులను చెదివి తెలుసుకుని వారికి చెప్పాలంటే కుదరదు. విద్యార్ధుల ఆలోచనలను తెలుసుకుని వారు అడిగే ప్రశ్నలకు జవాబులనివ్వాలి. తరగతిలోని సంచలనాన్ని గ్రహించగలగాలి. కొంచం వెనక్కి తగ్గి ఊపిరి పీల్చుకుని, బైబిలును అధ్యయనం చేస్తున్న వ్యక్తుల మధ్య జరిగే సంభాషణలో సగం మాత్రమే విన్నున్నామనే సంగతి గ్రహించాలి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఊ, ప్రియులారా! ఇప్పుడే అంశంలోకి వస్తున్నాం ఈ అంశపుముఖ్యత్వాన్ని గ్రహిస్తున్నారనుకుంటున్నాను. తర్వాత వచ్చేవారం, క్రైస్తవ్యం ఎలా ప్రారంభమయ్యిందనే అంశానికి చారిత్రిక ఆధారాలను పరిశీలిద్దాం. క్రైస్తవ్యం ఎలా ప్రారంభమయ్యిందనే ప్రశ్నకు అనేక జవాబులున్నాయి. అనగా, మీరు డిస్కవరీ చానల్ను చూస్తేచాలు, క్రిస్మసు, ఈస్టరు కాలంలో CNNను చూస్తే చాలు, విచిత్రమైన ఆలోచనలతో వారు జవాబుల్ని చూపిస్తారు. ఔను క్రైస్తవ్యంఎలా మొదలైంది? దాన్ని గురించి వచ్చేవారం చర్చిద్దాం. తప్పకుండా చూడండి.

మరిన్ని కార్యక్రమాలను చూడటానికి మా ఉచిత
ది జాన్ ఆంకర్బర్గ్ షో app

"Pray to accept Jesus Christ" @JAshow.org ను చేసుకోండి.

కాపీరైట్ 2015 ATRI.